



• ఇటీవల అల్ప్రాజోలం నిల్వ ఉంచిన వారిని పట్టుకున్న అధికారులు



• కామారెడ్డిలో పెద్దమొత్తంలో పట్టుబడ్డ అల్ప్రాజోలం (ఫైల్)



మత్తు దందా

- జిల్లాలో జోరుగా మత్తు పదార్థాల వినియోగం
- జిల్లామీదుగా ఇతర ప్రాంతాలకు రవాణా
- కల్లులో కలిపే మత్తు పదార్థాల వినియోగం
- ఇటీవల కామారెడ్డిలో అల్ప్రాజోలం పట్టివేత
- గతంలో 25కిలోల కల్లులో కలిపే క్లోరోహైడ్రైట్ స్వాధీనం
- కామారెడ్డి, బాన్సువాడలలో గంజాయి స్వాధీనం
- అధికారుల పర్యవేక్షణ లేకనే మత్తు పదార్థాల అక్రమ రవాణా
- నిద్రపోతున్న నిఘా వర్గాలు

కామారెడ్డి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నిషేధిత మత్తు పదార్థాల స్మగ్లింగ్ జోరుగా సాగుతోంది. జిల్లాలో ఏదో ఒకచోట కల్లులో కలిపే అల్ప్రాజోలం, క్లోరోహైడ్రైడ్‌తో పాటు గంజాయి లాంటి మత్తు పదార్థాలు లభ్యమవడమే ఇందుకు నిదర్శనం. అంతేకాకుండా జిల్లాల మీదుగా ఇతర ప్రాంతాలకు జోరుగా మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నారు. జిల్లాలో కల్లులో కలిపే మత్తు పదార్థమైన అల్ప్రాజోలం, డైజోఫాం, క్లోరోహైడ్రైట్‌ను కొందరు కల్లు వ్యాపారస్తులతోపాటు స్మగ్లర్లు వినియోగిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు నిఘా లేకపోవడంతో నిషేధిత మత్తుపదార్థాలను ఇతరప్రాంతాలకు అక్రమంగా సరఫరా చేస్తున్నారు. అల్ప్రాజోలం, క్లోరోహైడ్రైడ్ కాకుండా గంజాయి లాంటి మత్తుపదార్థాలను విచ్చలవిడిగా వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలోనూ జిల్లాలో గంజాయిడంపులు, పెన్సిడిల్ దగ్గు మందు, అల్ప్రాజోలం లాంటి మత్తు పదార్థాలు పట్టుబడ్డాయి. ఇటీవల కామారెడ్డిలో కల్లులో కలిపే నిషేధిత అల్ప్రాజోలాన్ని సరాఫరా చేస్తున్న వ్యక్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. ఇలా జిల్లాలో మత్తుపదార్థాల స్మగ్లింగ్ సాగుతున్నదడానికి ఇదే నిదర్శనం. ఎక్సైజ్, పోలీసులు శాఖల్లోని నిఘా వర్గాల పర్యవేక్షణ లేకపోవడం, మొద్దునిద్రలో ఉండడంతోనే మత్తుపదార్థాల వినియోగం జోరుగా సాగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి.

• జిల్లాలో 22 కల్లు డిపోలు

జిల్లాలో కల్లు డిపోలు 22 ఉండగా కల్లు బట్టీలు 160 ఉన్నాయి. గీతా కార్మికులు 1200 మంది ఉన్నారు. జిల్లాలో ఈత, తాటి చెట్లు పెద్దమొత్తంలో లేవు. ఉన్నవాటి నుంచే కల్లును తీసి గీతా కార్మికులు కల్లులో నీళ్ల కలుపుతూ విక్రయిస్తున్నారు. కానీ కొందరు వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా చెట్ల నుంచి గీసిన కొద్దిపాటి కల్లును మత్తు పదార్థాలతో కల్తీ చేస్తూ విక్రయిస్తున్నారు. జిల్లాలో కల్తీ వ్యాపారులు కొంతకాలం పాటు తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ జోరుగానే సాగుతోంది. గతంలో కల్తీకల్లులో ప్రధానంగా వాడే మత్తు పదార్థాల సరఫరాపై నిఘాపెట్టి దాడులు నిర్వహించారు. అప్పట్లో కల్తీ కల్లులో కలిపే మత్తు మందులను సరఫరా చేసే వారిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని పెద్దమొత్తంలోనే ముడి సరుకులను స్వాధీనం చేసుకున్న ఘటనలు ఉన్నాయి. ఈక్రమంలో కొద్దిరోజులపాటు కల్తీ కల్లువ్యాపారం తగ్గింది. ఇటీవల ఈమధ్యే వ్యాపారం మరింత పెరిగింది.

• అల్ప్రాజోలం, క్లోరోహైడ్రైడ్ మత్తు పదార్థాలను ఉపయోగిస్తూ..

జనాన్ని మత్తులో చిత్తు చేసేందుకు కల్లులో అల్ప్రాజోలం, డైజోఫామ్, క్లోరోహైడ్రైడ్ లాంటి ప్రమాదకరమైన మత్తుపదార్థాలను వ్యాపారులు ఉపయోగిస్తూ కల్తీకల్లును తయారు చేస్తున్నారు. గతంలో కల్తీకల్లు తయారీలో వ్యాపారులు డైజోఫామ్, క్లోరోహైడ్రైడ్ లాంటి మత్తు పదార్థాలను ఉపయోగించేవారు. వీటిలభ్యత తగ్గడం ధర ఎక్కువగా ఉండడంతో ఇటీవల కాలంలో అల్ప్రాజోలం అనే మత్తుమందును ఎక్కువగా వ్యాపారులు ఉపయోగించి కల్లును తయారు చేస్తున్నారు. చెట్లనుంచి తీసిన కొద్దిపాటి కల్లులో నీల్లు పోసి మత్తు మందు కలిపిన అనంతరం తియ్యగా ఉండేందుకు చాక్రిన్ పౌడర్, పులుపు కోసం ఈస్ట్ పౌడర్, నురుగు కోసం కుంకుడు రసం పోస్తున్నారు. మరిన్ని హానికరమైన పదార్థాలను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. దాదాపు జిల్లాలోని అన్నికల్లు దుకాణాల్లోనూ కల్తీకల్లే లభిస్తోంది. గతంలో పలు కల్లు దుకాణాలలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేసి టెస్టింగ్ కిట్ల ద్వారా పరిక్షించగా క్లోరైడ్ హైడ్రైడ్ ఉన్నట్లుగా గుర్తించారు. అంతేకాకుండా గతంలో కామారెడ్డి, పిట్లం, భిక్కనూరు, దోమకొండ, బీర్కూరు మండలాల్లో పలు (తరువాయి 8వ పేజీలో..)

నిద్రపోతున్న నిఘా వర్గాలు

జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ అధికారుల తనిఖీల్లో రెండుకిలలో అల్ప్రాజోలాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటనలే ఉన్నాయి తప్ప భారీమొత్తంలో పట్టుకున్న దాఖాలాల్వేవు. అల్ప్రాజోలాన్ని కల్లులో మత్తుకోసం వాడుతుంటారు. అదేవిధంగా మత్తుకు అలవాటుపడిన యువతను టార్గెట్ చేసుకొని ఈ మత్తుపదర్థాలను హైదారాబాద్‌కు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. మత్తు పదార్థమైన గంజాయిలాంటివి పట్టుపడ్డ ఘటనలు మాత్రమే ఉన్నాయి. ఇలా జిల్లాలో మత్తుపదార్థాలకు అడ్డగా మారుతుండటం ఆందోళనకు గురిచేస్తోంది. అధికారుల పర్యవేక్షణ లేక నిఘావర్గాల నిఘా కరువు అవ్వడంతోనే జిల్లాలు మత్తుపదార్థాల రవాణాకు అడ్డాగా మారుతుందనే విమర్శలున్నాయి. ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు చెందిన నిఘాబృందాలు జిల్లా అధికారులకు సమాచారం లేకుండా వచ్చి పట్టుకున్నారంటే జిల్లా సంబంధితశాఖల ఉన్నతాధికారులు కానీ, నిఘావిభాగాలు కానీ ఏం చేస్తున్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

పోలీసుల పనితీరును మెరుగుపరుస్తా..

- ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తా
- రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలపై ఫోకస్ పెడతాం
- కామారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్‌పై ప్రత్యేక దృష్టి
- పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటాం
- 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో నూతన ఎస్పీ రాజేష్‌చంద్ర



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పోలీసుశాఖలో మౌలిక వసతులను కల్పిస్తూ పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరును మరింత మెరుగుపరుస్తానని నూతనంగా నియమితులైన జిల్లా ఎస్పీ రాజేష్‌చంద్ర అన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్‌లపై ప్రత్యేక నిఘా ఉంచుతానని ప్రధానంగా కామారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్‌పై దృష్టిసారిస్తానని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నియంత్రణకు పటిష్ఠమైన నిఘా ఏర్పాటుచేస్తామన్నారు. జిల్లా ఎస్పీగా రాజేష్‌చంద్ర బాధ్యతలు స్వీకరించిన అనంతరం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు అంశాలను ప్రస్తవించారు.

• రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలపై ప్రత్యేక దృష్టి

"కామారెడ్డి జిల్లా విస్తీర్ణం చాలానే ఉందని పోలీసుశాఖ పరిధిలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ సబ్‌డివిజన్‌లున్నాయి. ఈ డివిజన్‌ల పరిధిలో జాతీయ రహదారులు ఉండడంతోపాటు అంతరాష్ట్ర సరిహద్దులున్నాయి. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు ఎక్కు వగా ఉన్నట్లు గుర్తించాను. దీంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటాం. 44వ, 161వ జాతీయ రహదారులపై ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగడంతో పాటు ప్రాణనష్టం అవుతున్నట్లు పోలీసుశాఖ రికార్డుల్లో ఉన్నాయి. ఈ రహదారులపై బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి రోడ్డుప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. స్పీడ్ గన్స్‌ను ఏర్పాటుచేస్తాం. హైవేపెట్రోలింగ్‌ను మరింత ముమ్మరంచేస్తాం. దొంగతనాలు కూడా ఎక్కువగానే ఉన్నట్లు తెలిసింది. పట్టణ శివారులోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ దొంగతనాలు జరుగుతున్నాయి. అంతరాష్ట్ర సరిహద్దులకు జిల్లా ఉండడంతో ఇతర రాష్ట్రాల దొంగలు ఎక్కువగా వస్తు దొంగతనాలకు పాల్పడుతున్నారు. అంతరాష్ట్ర దొంగల ముఠాపైనే కాకుండా జిల్లాలోని దుండగులపై మరింత నిఘా పెడుతాం" అని ఎస్పీ పేర్కొన్నారు.

• పట్టణ పోలీసుస్టేషన్‌పై ప్రత్యేక నిఘా

జిల్లాలోని అన్నిపోలీసుస్టేషన్‌లపై నిఘా మరింత పటిష్టపరుస్తామని ఎస్పీ రాజేష్‌చంద్ర అన్నారు. "ప్రధానంగా జిల్లాకేంద్రంలోని పట్టణ పోలీసుస్టేషన్‌పై ప్రత్యేక ఫోకస్ పెడతాం. అందుకే రాగానే కామారెడ్డి పట్టణ పోలీసుస్టేషన్‌ను తనిఖీచేశాను. స్టేషన్‌లో ఫిర్యాదుదారులకు మరిన్నిసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటా. పోలీసు స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదుదారులకు న్యాయం చేకురేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. స్టేషన్‌లలో ఎలాంటి సెటిల్‌మెంట్లు పంచాయతీలు లేకుండా నిఘా పెడుతాం. కామారెడ్డి పట్టణం శివారు ప్రాంతాలను పర్యటించాను. పట్టణకేంద్రంలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్నారు. ఇది నిబంధనలకు చాలా విరుద్ధం. ఇకపై ఎవరైనా నంబర్ ప్లేట్‌లేకుండా వాహనాలు నడిపితే వారిపై చర్యలు తీసుకుంటా"మని ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు.

ఎస్పీగా రాజేష్‌చంద్ర బాధ్యతల స్వీకరణ

కామారెడ్డి టౌన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి నూతన ఎస్పీగా సోమవారం రాజేష్‌చంద్ర బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్టపరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా పోలీసు అధికారులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పద్ధతి మార్చుకోవాలి

- ప్రజల సొమ్మును తీసుకుంటూ నాయకులకు పనిచేయొద్దు
- ఉద్యోగం చేయండి తప్ప ఇన్‌ఫార్మర్ పనిచేయొద్దు
- కల్పితాలు చెప్పి రెగ్యులర్ ఉద్యోగులను ఇబ్బంది పెడితే సహించేది లేదు: కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి
- 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనంలోని పలు అంశాలపై సమావేశంలో చర్చ



మాట్లాడుతున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డిటౌన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపల్‌లో పనిచేస్తున్న ప్రతీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి పదతిని మార్చుకోవాలని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మధ్యాహ్నం 2గంటల నుంచి రాత్రి 8గంటల వరకు వివిధ విభాగాల కార్మికులు, అధికారులు, కాంట్రాక్టర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సొమ్మును తీసుకుంటూ నాయకులకు పనిచేయవద్దని మున్సిపల్ కార్యాలయం ఏమి అత్తగారిల్లు కాదని ఇష్టం వచ్చినట్లు వస్తాం.. ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తామంటే కుదరదని హెచ్చరించారు. ఉద్యోగం కోసం వచ్చి ఆ పనిచేయాలే తప్ప ఇన్‌ఫార్మర్ పనులు మానుకోవాలని, కల్పితాలు చెప్పి రెగ్యులర్ ఉద్యోగులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని అన్నారు. ఒకవేళ వారు తప్పు చేస్తే నేరుగా తన దృష్టికి తేవాలని, కులంకుశంగా పరిశీలించి వారిపై చర్యలకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అలా కాదని ఎవరికి నచ్చినట్లు వారు చేస్తామంటే నిబంధనల ప్రకారమే ఉద్యోగంలోంచి తీయిస్తానని తెలిపారు. ఉన్న వారిందరిని తీసేసి కొత్త నోటిఫికేషన్ వేయించి ఉద్యోగాల భర్తీ (తరువాయి 8వ పేజీలో..)



భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ సలహాదారులు పోచారం

అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతీ నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బాన్సువాడ మండలం నాగారం గ్రామంలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమానికి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. నాగారం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఇల్లు లేని నిరుపేదలు దరఖాస్తు పెట్టుకున్నారని, వారిలో 79 మందికి ఇందిరమ్మ ఇల్లు పేరుతో రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. ఈ 5లక్షల రూపాయలు ఇంటి ఆడబిడ్డ పేరుతో పూర్తిగా ఎటువంటి టాక్సులు లేకుండా లబ్ధిదారుల బ్యాంకు అకౌంటులో ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు. ఒక్కో ఇంటికి రూ.5లక్షలను నాలుగు విడతలుగా విడుదల అవుతాయన్నారు. బేస్మెంట్ లెవెల్ వరకు రూ.లక్ష, లెంటిల్ వరకు రూ.లక్ష, స్లాబ్ పూర్తిఅయిన తర్వాత రూ.2లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తి, రంగులు, బాత్‌రూమ్, టాయిలెట్ నిర్మాణం పూర్తిఅయిన తర్వాత చివరివిడత రూ.లక్ష లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా విడుదల చేస్తామని తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గంలో సొంత ఇంటి కల సహకారం చేసి పేదవారి ముఖాల్లో చిరునవ్వు చూడడమే తన లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

మంగళవారం	బుధవారం
ఇఫ్తార్ : సా.6.30	సహర్ : ఉ.5.05


గొప్పలకు చేసే దానధర్మాలు అల్లాహ్‌కు ఇష్టముండదు. గోప్యంగా చేసే దానధర్మాలు ఉత్తమం



ఎల్లారెడ్డికి యంగ్ ఇండియా సమీకృత గురుకులం మంజూరు 7

గుట్టలు మాయం!

- బాన్సువాడలో జోరుగా అక్రమ మొరం దందా
- వాల్టా చట్టాన్ని చుట్టంగా మార్చుకుంటున్న మాఫియా
- అధికారుల నామమాత్రపు తనిఖీలు
- అక్రమార్కులపై చర్యల్లేవని సర్వత్రా చర్చ
- తాజాగా బాన్సువాడలో పట్టుబడిన టిప్పర్లు, జేసీబీలు
- స్వల్ప జరిమానాలతో వదిలేసిన అధికారులు
- ఇకనైనా మొరం తవ్వకాలకు అడ్డుకట్టపడేనా?



బాన్సువాడ మండల శివారులో అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్న దృశ్యం

బాన్సువాడ, మార్చి10 (ఆంధ్రజ్యోతి): గుట్టలు మాయమైపోతున్నాయి. బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో మొరం దందా యథేచ్ఛగా సాగుతోంది. తవ్వేందుకు కాదేదీ అనర్హమన్నట్లు అక్రమార్కులు గుట్టలను తవ్వేస్తున్నారు. వాల్టా చట్టానికి విరుద్ధంగా మొరం తవ్వకాలు చేస్తున్నారు. పెద్దఎత్తున సాగుతున్న మొరం అక్రమ దందాపై అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జోరుగా మొరం తవ్వకాలు

బాన్సువాడ, నసుల్లాబాద్ మండల దుర్కి, సోమేశ్వర్ గుట్ట, రైతు నాగర్ చిన్నగుట్ట శివార్లలో మొరం దందా యథేచ్ఛగా సాగుతోంది. బాన్సువాడ మండలంలోని, సోమేశ్వర్, బోర్లం, రాంపూర్, దేశాయిపేట, బీర్కూరు మండలంలోని రైతునగర్, తిమ్మాపూర్, నసురుల్లాబాద్ మండలంలోని రాములు గుట్ట, కోటగిరి మండలంలోని రాయకూర్, కొత్తపల్లి, వర్ని మండలంలోని తగిలేపల్లి, లక్ష్మాపూర్ ప్రాంతాల్లో గుట్టలను తవ్వేస్తున్నారు. తవ్విన మొరాన్ని రాత్రివేళల్లో రవాణా చేస్తున్నారు. వెంచర్లు, ఇళ్ల, ఇతర నిర్మాణాల కోసం విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సొంత అవసరాల కోసం మట్టి, మొరం తవ్వకాలు జరిపినా తప్పనిసరిగా రెవెన్యూ, గనుల శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఎలాంటి అనుమతులూ లేకుండా ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతున్నారు. అక్రమార్కుల తవ్వకాలతో ఈ ప్రాంతాలు క్వారీలను తలపిస్తున్నాయి.

అక్రమార్కులపై చర్యలేవీ?

మొరం అక్రమ తవ్వకాలు, రవాణా దందాపై ప్రజలు గతేడాది కలెక్టర్‌కు ప్రజలు ఫిర్యాదు చేయగా.. బాన్సువాడ సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు దుర్కి శివార్లలో గుట్టలను అధికారులు పరిశీలించారు. కానీ మొరం తవ్వకాలు జరిపిన వారిపై ఎలాంటి చర్యలూ తీసుకోకుండా వదిలేశారు. ప్రజల ఫిర్యాదు మేరకు కలెక్టర్ అధికారులు విచారణ చేయాలని రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చిన అక్రమ తవ్వకాలు జరిపి గుట్టలను స్వాహాచేసిన వారిపై రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో లోతైన దర్యాప్తు చేయకుండా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తూ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాల్సిన అధికారులే కొందరు మొరం మాఫియాకు వత్తాసు పలుకుతున్నారని బలమైన ఆరోపణలు విన్పిస్తున్నాయి. గుట్టలను తవ్వి పగలు, రాత్రి తేడాలేకుండా మొరం అక్రమ తవ్వకాలు ఎవరు చేసారో రైతులు, ప్రజలను విచారిస్తే తెలుస్తుంది. సీసీ కెమెరాలను ఆ ఏరియా ప్రధాన రహదారిపై ఉన్న వాటిని పరిశీలించినా వాస్తవాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. మొరం అక్రమ రవాణా బాధ్యులెవరు.. (తరువాయి 8వ పేజీలో..)

ఇసుక రవాణాపై సబ్ కలెక్టర్‌కు రైతుల ఫిర్యాదు 8

జలాల్‌పూర్‌లో విగ్రహ ప్రతిష్ఠాపన



పోచారంను సన్మానిస్తున్న గ్రామ ప్రజలు

వర్ని,మార్చి10(ఆంధ్రజ్యోతి): వర్ని మండలం జలాల్‌పూర్ గ్రామంలో సోమవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి శ్రీ కృష్ణ మల్లన్న మందిరంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను గ్రామ ప్రజలు సన్మానించి దేవత మూర్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగంపల్లి గంగారాం, సీహెచ్ గంగారాం, రంజ్యానాయక్, గోపాల్, నరెడ్ల శ్రీను, గోవర్ధన్, బాలు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిద్దులగుట్టపై ఘనంగా పల్లకీ సేవ



సిద్దులగుట్టపై పల్లకి సేవలో పాల్గొన్న వినయ్‌రెడ్డి

పెర్కిట్, మార్చి10(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై నందీశ్వర మహరాజ్ ఆధ్వర్యంలో సోమవారం పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ పొద్దుటూరి వినయ్‌రెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా నిన్నే నమ్ము కున్న పరామశివుడా అనే వీడియా క్యాసెట్‌ను ఆవిష్కరించారు. కొండవీటి శ్యామ్‌ప్రసాద్ గ్రూప్ పాడి తయారు చేసిన క్యాసెట్‌ను ఆవిష్కరించారు. అదే విధంగా శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పంచా మృతాలతో సిద్దేశ్వరునికి అభిషేకాలు చేశారు. సిద్దులగుట్టపై ప్రతీసోమ వారం ఆలయ కమిటీ వారు అందించే అన్నప్రసాదాన్ని భక్తులు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పీసీ.గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య, బి.సుమన్, హజరి సతీష్, చరణ్‌రెడ్డి, ప్రశాంత్ గౌడ్, బోండ్ల ఆనంద్, సిద్దులగుట్ట సేవ సమితి సభ్యులు, భజన మండలి వారు పాల్గొన్నారు.

డ్రోన్ ద్వారా రసాయక మందుల పిచికారీపై శిక్షణ



బినోలలో డ్రోన్ ద్వారా పిచికారీ విధానంపై వివరిస్తున్న అధికారులు

నవీపేట,మార్చి10(ఆంధ్రజ్యోతి): మండలంలోని బినోలలో సోమవారం డ్రోన్ ద్వారా రసాయన మందుల పిచికారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మ నిజామాబాద్ ఆధ్వర్యంలో గ్రామీణ యువ రైతుల నైపుణ్య శిక్షణ(ఎస్‌టీఆర్‌వై)లో భాగంగా ఆధునిక వ్యవసాయానికి సంబంధించిన శిక్షణ పొందిన తర్వాత వారు వ్యవసాయంలో డ్రోన్ వాడుతూ స్వయం ఉపాధి కల్పించుకోవడానికి వీలుగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పథక సంచాలకులు కెన్నత్ ప్రవీణ్, ఏవో నవీన్ కుమార్, డీపీఎం భరత్ కుమార్, సాయి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక

బోధన్‌రూరల్,మార్చి10(ఆంధ్రజ్యోతి): నేడు బోధన్ పట్టణంలోని విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార కేంద్రంలో వినియోగదారుల సమస్యలు పరిష్కరించబడతాయని ట్రాన్స్‌కో డీఈ ఎండీ ముక్తార్ తెలిపారు. మంగళవారం బెల్లాల్ రోడ్డులో గల సబ్ స్టేషన్ వద్ద ఉదయం 10:30గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బోధన్ టౌన్ 1, 2 సెక్షన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు రాత పూర్వకంగా రాసి ఇచ్చినట్లయితే అప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. వినియోగదారులు నూతన విద్యుత్ కనెక్షన్ల కొరకు, విద్యుత్ సర్వీసుల కేటగిరిల మార్పు, తప్పుడు కరెంట్ బిల్లుల సరి చేయుట, తప్పుడు రీడింగ్ సరిచేయుట, విద్యుత్ సరఫరాలో నాణ్యత, హెచ్చుతగ్గుల కోసం ఫిర్యాదులు చేయాలన్నారు. తక్షణమే పరిష్కారం లభిస్తుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ నాగేష్ కుమార్, టౌన్ ఏఈ నాయిని కృష్ణ, కళ్యాణ్‌లతో విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక బుధవారం నిర్వహిస్తున్నట్టు విద్యుత్ ఏడీఈ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10గంటల నుంచి ఒంటి గంట వరకు జంబి హన్మాన్ ఆలయ ప్రాంగణంలో ఆర్మూర్‌టౌన్ 1, 2 దేగాం సెక్షన్ విద్యుత్ వినియోగదారులు ఏమైన సమస్యలు ఉంటే పరిష్కారించుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడీఈ తెలిపారు.

మోపాల్:నగరంలోని సారంగపూర్ గ్రామంలో విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేందుకు సుమారు 10లక్షల నిధులతో కొత్త బ్రేకర్‌ను సోమవారం అమర్చారు. దీంతో గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా ఉంటుందని తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో డీఈ ఉత్తమ్ జాడే, ఏడీఈ బాలేష్‌కుమార్, ఏఈ శ్రీనివాస్, సిబ్బంది సంజీవ్‌కుమార్, గ్రామ పెద్దలు సుదర్శన్, శ్రీనివాస్‌గౌడ్, హరిచంద్, రామ్‌సింగ్, అక్బర్, అఫ్సర్, గులాబ్‌సింగ్, తదితరులు ఉన్నారు.

విద్యుత్ శాఖ రైతు పొలంబాట

ఎడపల్లి, మార్చి10(ఆంధ్రజ్యోతి):ఎడపల్లి మండల కేంద్రంలోని ఠాణాకలాన్ గ్రామంలో సోమవారం విద్యుత్ శాఖ అధ్వర్యంలో రైతు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈ ముక్తార్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పొలంబాట కార్యక్రమం ద్వారా రైతుల పొలాలలో ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని, బోరు మోటారు ఎక్కువ మోతాదులో ఆంప్స్ తీసుకుంటే వాటికి కెపాసిటర్‌ను ఏర్పాటు చేసి తగ్గించడం జరుగుతందన్నారు. రైతుల పొలాలలో విద్యుత్ తీగల ద్వారా ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించడం జరుగుతందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ ప్రభాకర్, ఏఈ కిషోర్ రెడ్డి, లైన్‌మెన్‌లు పవన్, సాయిబాబా, రైతులు తదితరులు ఉన్నారు.

తాడ్‌బిలోలిలో వ్యక్తి ఆత్మహత్య

రెంజల్,మార్చి10(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడ్‌బిలోలి గ్రామానికి చెందిన పోశెట్టి(55)అనే వ్యక్తి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్‌ఐ సాయన్న తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాడ్‌బిలోలి గ్రామానికి చెందిన పోశెట్టి గత కొన్ని రోజుల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్‌ఐ తెలిపారు. అటు వైపుగా వెళ్లిన గ్రామస్థులు మృతదేహన్ని చూసి కుటుంబీకులకు, పోలీసులకు స మాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్‌ఐ సాయన్న జాలర్ల సహయంతో మృతదేహన్ని బయటకు తీసి పోస్టుమార్టంకు తరలించి మృతుడి కుమారుడు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎడపల్లిలో సావిత్రీ బాయి పూలేకు ఘన నివాళి



సావిత్రీ బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

మెండోర, మార్చి10(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి మహిళ విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన సావిత్రిబాయి పూలే పోరాటాలను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి మూర్తి కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలోని బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దాసరి మూర్తి మాట్లాడుతూ దేశ తొలి ఉద్యమకారిణి స్త్రీల హక్కుల కోసం పోరాడిన వీరవనిత ఆడ పిల్లల చదువు కోసం కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. సమాజంలో రుగ్మతలు రూపుమపడానికి పాటుపడిన స్త్రీ సంఘ సంస్కర్త సావిత్రిబాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక నాయకులు గుండోజి రవి, లక్కంపల్లి గంగాధర్, హంస నరేష్, గోకల్ కర్ రమేష్, గుర్రం పోచయ్య, వడ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్: ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. జిల్లా కేంద్రంలోని మాల మహానాడు జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సమిష్టిగా పోరాటం చేసిందన్నారు. విద్య బోధించడానికి వీధులగుండా వెళితే బ్రాహ్మణ సమాజం స్త్రీలకు విద్యబోధించవద్దని పేడనీళ్లు ఆమెపై పోసిన స్త్రీలకు విద్య బోధించిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ నీరడి లక్ష్మణ్, నగర అధ్యక్షుడు సక్కి చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు విజయ, ప్రధాన కార్యదర్శి ప్రభంజన్, తాటి రాజు, సంతోష్, సునీత, లావణ్య, మంజుల, పుష్ప, గంగవ్వ, రమ్య, విమల, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: సమాజంలోని అసమానతలు రూపుమాపడానికి అలుపెరుగని పోరాటం చేసిన దీరవనిత సావిత్రీబాయిపూలే ఓ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య అన్నారు. భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా సిరికొండలో సోమవారం సావిత్రీబాయి పూలే చిత్రపటానికి సహచర ఉపాధ్యాయులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహిళల హక్కుల సాధన కోసం,సాధికారత కొరకు నిరంతరం కషి చేసిప తొలి తరం ఉద్యమకారిణి గా మహిళల్లో ఆత్మగౌరవాన్ని నిలుపడం కోసం ఎన్ని అవమానాలు ఎదురైన సేవ చేసిన మహనీయురాలుసావిత్రబాయి పూలే అని ఆయన కొనియాడారు. సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా నేటి మహిళలు సమాజంలో పేరుకుపోతున్న మూఢ నమ్మకాలకు, అసమానతలకు వ్యతిరేకంగా పనిచేయాలని నర్సయ్య కోరారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం సావిత్రీ భాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీ భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకముందే మహిళలకు విద్య నేర్పించి సమాజంలో ఉన్న ఎన్నో మూఢ నమ్మకాలపై పోరాటాలు చేసిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు విద్యనందించిన ఘనత సావిత్రీభాయి పూలే దంపతులకు దక్కుతుందన్నారు. ఈ రోజు మహిళలు అన్నిరంగాల్లో ముందున్నారంటే ఆనాటి సావిత్రీ భాయి పూలే పోరాట ఫలితమేనని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు డల్లా సురేష్ మాదిగ, నాయకులు కర్రోళ్ళ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు బండారి హబీబ్, అంబేద్కర్ యువజన నాయకులు జొగ్గరి నరేందర్, సాయి చిరు,డల్లా సాయిలు, సంగెంసంజీవ్ ఉన్నారు.

భీమ్‌గల్: సమాజంలో స్త్రీల పాత్ర ఎంతో గొప్పదని మహిళ సాధికారతకు కృషి చేయాలని తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సరిత తెలిపారు. సోమవారం పట్టణ కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ సరిత మాట్లాడుతూ సమాజంలో మహిళలపై వివక్ష కొనసాగుతూనే ఉందని, ఈ కార్యక్రమంలో ఎంఈవో స్వామి, డీటీఎఫ్ జిల్లా అధ్య క్షుడు ఎం.బాలయ్య, మండల అధ్యక్షుడు జాన్‌విల్సన్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పెంటన్న, జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఓమాజి, స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్రకార్యదర్శి కె.సాలమిన్, బహుజన నాయకులు శ్రీనివాస్, బహుజన కళాకారులు దామోదర్, స్పెషల్ ఆఫీసర్ అనురాధ, ఉపాధ్యాయులు, బోధ నేతల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి పరిశీలన

● 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన



నీటి శాంపిళ్లను పరిశీలిస్తున్న అధికారులు

జక్రాన్‌పల్లి, మార్చి10(ఆంధ్రజ్యోతి): మండలంలోని అర్గుల్ గ్రామంలో చిన్నగుట్ట ప్రాంతంలో ఉన్న మిషన్‌భగీరథ ప్రాజెక్టును ఆర్‌డబ్ల్యుఎస్, ఇతర శాఖల అధికారులు సందర్శించి పరిశీలించారు. సోమవారం మిషన్ భగీరథ నీరు కలుషితం అనే కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు ఎంపీడీవో సతీష్‌కుమార్, ఎంపీవో యుసుఫ్‌ఖాన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మోహన్ రెడ్డి, అర్గుల్ పంచాయతీకార్యదర్శి రాజేశ్వర్‌లు కలిసి మిషన్ భగీరథ ప్రాజెక్టు వెళ్లారు. అనంతరం ఈ ప్రాజెక్టులో ఉన్న ల్యాబ్‌లో నీటి శాంపిళ్ళను అధికారులు పరిశీలించారు. గత కొన్ని రోజుల నుంచి జలాల్‌పూర్ నుంచి వచ్చే నీరు కలుషితమై అర్గుల్ మిషన్ భగీరథ వస్తున్నాయని అధికారులు తెలిపారు. అయిన ప్పటికీ అర్గుల్ మిషన్ భగీరథ ప్రాజెక్టులో నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తున్నామన్నారు. అలాగే నీటిని శుద్ధిచేసే సరఫరా చేస్తున్నప్పటికీ అలాగే నీరు సరఫరా అవుతుందని అధికారులు తెలిపారు. అర్గుల్ మిషన్ భగీరథ ప్రాజెక్టు నీటిని శుద్ధిచేసే రోజు వాడే కెమికల్ అయిపోయిందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం అర్గుల్ ప్రాజెక్టులో నీటిని శుద్ధిచేసి ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నామని, రెండు మూడు రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించి ప్రజలకు మంచి తాగునీరు సరఫరా చేస్తామని అధికారులు తెలిపారు. అధికారుల వెంట మిషన్ భగీరథ ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఇళ్ల స్థలాలను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

● ఏఎంసీ చైర్మన్‌పై తహసీల్దార్‌కు ఫిర్యాదు



పొతంగల్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న గ్రామస్థులు

కోటగిరి,మార్చి10(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి రాష్ట్రంలో నిరుపేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు అతని తమ్ముడు కబ్జా చేయడంపై సుంకిని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొతంగల్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ గంగాధర్‌కు ఈ విషయమై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సాయిలు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సుంకిని గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారన్నారు. కొంతమంది అక్కడికి వెళ్లి ఇళ్లను నిర్మించుకున్నారని ఆయన తెలిపారు. మరికొంత మంది కనీస వసతులు లేకపోవడంతో అక్కడికి వెళ్లి ఇళ్లను నిర్మించుకోలేకపోయ్యారన్నారు. ఈ సమస్యను రాష్ట్ర వ్యవసాయ సలహదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి లేఅవుట్ చేసి నిరుపేదలకు పంపిణీ చేయాలని గతంలో రెవెన్యూ అధికారులను ఆదేశించారని తెలిపారు. ప్రభుత్వం మారడంతో లేఅవుట్ పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇదే అదనుగా ప్రస్తుత మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు తన అనుచరులతో కలిసి ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై ఏఎంసీ చైర్మన్‌ను ప్రశ్నిస్తే నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ఆక్రమణలను అడ్డుకుని నిరుపేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన వారిలో మాజీ సర్పంచ్ సగతురాం, విఠల్, అశోక్, సునీల్, దీరాజ్ తదితరులున్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



ఆర్మూర్‌లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న దృశ్యం

ఆర్మూర్ టౌన్, మార్చి10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరహర దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జీ మైలారం బాలు మాట్లాడుతూ అసెంబ్లీలో సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, ఎస్సీవర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అమలు చేసే వరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని, జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి చెవురి శ్యామ్, మైలారం రాము, నూత్‌పల్లి సంతోష్, సంకేపల్లి విప్లవ్, ఎడపల్లి సంతోష్, సొన్నాల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ పూర్తయ్యే వరకు అన్ని రకాల ఉద్యోగాల ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరవధిక నిరాహార దీక్షలకు పిలుపునివ్వడంతో సోమవారం రెంజల్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు నిరవధిక దీక్షలునిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లస్సింగారి భూమయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడతామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానికి విరుద్ధంగా ఉద్యోగాల ఫలితాలు ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వర్గీకరణ పూర్తయ్యేంత వరకు అన్ని రకాల నియామకాలను ఆపాలని లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బండారు పోశెట్టి, ఫకీరా నాయక్, భూమన్న, సాయిలు, ఒడ్డెన్న, గంగారాం,అశోక్, రాములు,అబ్బన్న, భూమన్న పాల్గొన్నారు.

కోటగిరి: ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచీరాం డిమాండ్ చేశారు. పొతంగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరవధిక నిరసన దీక్ష సోమవారంతో రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పోచీరాం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేస్తే 59ఉప కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు దీక్షలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు యాదవరావు, సాయిలు, అబ్బయ్య, సంగయ్య, సురేష్, నవీన్, లాలయ్య, జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయిలో మహిళా దినోత్సవ వేడుకలు



మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న తహసీల్దార్

ఇందల్వాయి,మార్చి10(ఆంధ్రజ్యోతి):మండలం లోని తహశీల్దార్ కార్యాల యంలో సోమవారం మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తహసీ ల్దార్ వెంకట్రావ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని కొనియాడారు. మహిళలను ప్రతీఒక్కరు గౌర వించాలని మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్రావ్,డిప్యూటీతహశీల్దార్ శైలజా,రెవె న్యూ ఇన్‌స్పెక్టర్ మోహన్, జూనియర్ అసిస్టెంట్ అని త, అటెండర్లు లక్ష్మీ,అంజమ్మ,రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

● చౌట్‌పల్లిలో ఘనంగా మహిళా దినోత్సవం

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని వారిని గౌరవించడం మనవిధి అన్నారు. ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు ఉంటారని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న మహిళ ఉపాధ్యాయినులు వర్ష, టీ శ్రీలత, డిజే మమత, డిజే లత, పాఠశాల సిబ్బందిని శాలువలతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు సావిత్రిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

బోధన్‌రూరల్,మార్చి10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని మధుమలాంచ ఉన్నత పాఠశాలలో కరాటే మాస్టర్ అశోక్ కుమార్ రోడే విద్యార్థులకు కరాటే శిక్షణ ఇస్తున్నారు. సోమవారం విద్యార్థులకు టౌన్ సీఐ వెంకట నారాయణ చేతుల మీదుగా దుస్తులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు ఆత్మరక్షణ ఎంతో అవసరమని, విద్యార్థులు కరాటే మంచి నైపుణ్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, సింగం, హెడ్‌మాస్టర్ నరేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు



నవీపేటలో పైపులైన్‌కు మరమ్మతులు పరిశీలిస్తున్న కార్యదర్శి రవీందర్

నవీపేట,మార్చి10(ఆంధ్రజ్యోతి): నవీపేట గ్రామ పంచాయతీ పరిధిలోని శివాజీనగర్ కాలనీ సమీపంలో తాగునీటి పైపులైన్‌కు ఏర్పడిన లీకేజీకి సోమవారం అధికారులు మరమ్మతులు చేయించారు. నాలుగు రోజుల క్రితం సంబంధిత తాగునీటి పైపులైన్‌కు లీకేజీ ఏర్పడి నీరు వృథాగా వెళ్లడంతో స్థానిక 1, 2వ వార్డులలో నీటి కొరత ఏర్పడింది. ఈ విషయంపై సోమవారం 'ఆంధ్రజ్యోతి' దినపత్రిలలో "తాగునీటి పైపులైన్ లీకేజీని అరికట్టాలి" అనే వార్తకు అధికారులు స్పందించారు. సోమవారం పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్ తాగునీటి పైపులైన్‌కు ఏర్పడిన లీకేజీకి మరమ్మతులు చేయించడంతో 1, 2వ వార్డులకు యధావిధిగా తాగునీటి సరఫరా నిర్వహించారు. పైపులైన్ లీకేజీ మరమ్మతులకు కృషి చేసిన 'ఆంధ్రజ్యోతి' దినపత్రికకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

జీవితంపై విరక్తి చెంది యువకుడి ఆత్మహత్య

● వెల్కటూర్‌లో విషాదం



వెంకటేష్ (ఫైల్)

మెండోర, మార్చి10(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్కటూర్ గ్రామానికి చెందిన చంద్రగిరి వెంకటేష్ (39)అనే యువకుడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్సై నారాయణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గల్ఫ్ దేశం దుబాయి వెళ్లేవాడని ఇలా మూడుసార్లు దుబాయి వెళ్లి గత ఆరు నెలల క్రితం దుబాయిలో సరైన పని లేక గ్రామానికి తిరిగి వచ్చి ఆర్థికంగా నష్టపోయాడని మృతుడి భార్య తల్లిగారింటికి ఆదివారం వెళ్ళగా ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వివరించారు. మృతుడికి ముగ్గురు పిల్లలు, ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారని, అంత్యక్రియలకు వచ్చిన వారు మృతుడే పిల్లలను చూసి కన్నీటి పర్యాంతమయ్యారు. దీంతో గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే వెంకటేష్ మృతి చెందిన విషయంలో తెలియడంతో గ్రామంలో విషాదాఛాయలు అలుముకున్నాయి.

ధర్మపురి నర్సింహస్వామి జాతరకు ప్రత్యేక బస్సులు

పెర్కిట్, మార్చి10(ఆంధ్రజ్యోతి): ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి జాతరకు ఆర్మూర్ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడపుతున్నట్టు డిపో మేనేజర్ రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని, ఈ బస్సులకు మహాలక్ష్మీ పథకం ద్వారా ఉచిత ప్రయాణం, అదే విధంగా పురుషులకు పెద్దలకు రూ.200, పిల్లలకు రూ.120చార్జీలు వర్తిస్తాయని డిపోమేనేజర్ రవికుమార్ తెలిపారు.

13 నుంచి ధర్మారం రైల్వేగేటు మూసివేత

నవీపేట,మార్చి10(ఆంధ్రజ్యోతి): ఈ నెల 13నుండి మండలంలోని ధర్మారం 189ఏ రైల్వేగేటును మూసివేయడం జరుగుతుందని రైల్వే అధికారులు పేర్కొన్నారు. నవీపేట, జానకంపేట రైల్వే స్టేషన్‌ల మధ్యన ఉన్న ధర్మారం రైల్వే గేటు వద్ద అండర్‌పాస్ రహదారి నిర్మించడం కొరకు ఈ రైల్వే గేటును మూసివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తమ గమ్యానికి వెళ్లాలని రైల్వే అధికారులు సూచించారు.

బాధితులకు చెక్కుల పంపిణీ

నిజామాబాద్ అర్బన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పలువురు అనారోగ్య కారణాలతో చికిత్సలు పొంది సీఎం సహాయనిధికి దరఖాస్తులు చేసుకోగా నగరంలోని మారుతీ నగర్‌లోగల షబ్బీర్ అలీ క్యాంప్ కార్యాలయంలో నుడా చైర్మన్ కేశవేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, శివచరణ్, బాల్‌కిషన్, ఖుద్దూస్ తదితరులు బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

బోధన్‌రూరల్,మార్చి10(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణ ప్రజలు, వ్యాపారస్థులు తమ దుకాణ సముదాయాలకు సంబంధించి పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని పలు దుకాణ సముదాయాల్లో మున్సిపల్ పన్నుల వసూళ్ల ప్రత్యేక బృందం పన్నుల వసూళ్లకు పర్యటించారు.

అనుమతులు లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ధర్నా

నిజామాబాద్ అర్బన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తూ తప్పుడు ప్రచారాలతో హోర్డింగ్‌లు పెట్టిన ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని వినాయక్‌నగర్‌లోగల ఓ పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రంజిత్, ఫిరోజ్‌ఖాన్, సుబోద్, కుశాల్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

వేల్పూర్, మార్చి10(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ పంచాయతీకార్యదర్శులకు సూచించారు. ఆయన వెంట ఎంపీవో జావద్‌అలీ, పంచాయతీరాజ్ ఏఈ ఆమూల్య, కారోబార్ ఉన్నారు.

కేజీబీవీలో విద్యార్థినులకు బెడ్‌షీట్‌ల పంపిణీ

ముప్కాల్, మార్చి10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన 193బెడ్‌షీట్‌లను విద్యార్థినిలకు మండల విద్యాధికారి జక్కుల రవికుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వినోద, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అప్పుఇచ్చిన వారి వేధింపులకు యువకుడి ఆత్మహత్య



మృతుడు మనోహర్

సిరికొండ మార్చి 10 (ఆంధ్రజ్యోతి) అప్పిచ్చిన వారి వేధింపులకు తాళలేక ఆత్మహత్య చేసుకున్నయువకుడి ఘటన సిరికొండ మండలంలో వెలుగులోకి వచ్చింది. సిరికొండ మండలం మూషీర్‌నగర్ గ్రామానికి చెందిన బట్టు మనోహర్ అనే యువకుడు భార్య పిల్లలతో నివాసముంటున్నారు.అవసరం నిమిత్తం స్థానికంగా ఒకరి ద్దరి వద్ద సుమారు రెండేళ్ల క్రితం నలుబైవేలు అప్పుగా తీసుకున్నాడు. అప్పిచ్చినవారు నలుబై వేలకు వడ్డీతో కలిపి లక్షకుపైగా డబ్బులు అయినవి వాటిని చెల్లించాలని ఇటీవల వారు మనోహర్‌పై దాడిచేశారని, మొబైల్‌ఫోన్, మోటార్ బైక్‌ను లాక్కున్నారని మనోహర్ మూషీర్‌నగర్‌కు వచ్చి తండ్రి మోహన్‌లాల్‌కు చెప్పుకున్నాడని గ్రామస్థులు చెప్పారు. తండ్రి నీవు ఎలాంటి మనస్థాపానికి గురికాకు మోటర్‌బైక్ స్వాధీనం తాను నీ అప్పు తీరుస్తానని చెప్పి నట్లు గ్రామయువకులు చెప్పారు. మొబైల్ ఫోన్, మోటర్ బైక్ స్వాధీనం చేసుకున్నారనే కలత చెందిన బట్టు మనోహర్ శుక్రవారం నాడు సిరికొండలో గడిమందు కొనుక్కొని అంగడి బజారులో చెట్టుకింది తాగినట్లు ఆయనే నేరుగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యా సిబ్బందికి చెప్పగా వారు అంబు లెన్స్‌లో నిజామాబాద్ తరలించారు. నిజామాబాద్ ఆసుపత్రిలో చికిత్స చేసిన వైద్యులు మనోహర్ బతుకడం కష్టమని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేట్‌లో గల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ మనోహర్ చికిత్స పొందుతూ సోమవారం చనిపోయాడు. మనోహర్‌కు భార్య గౌతమి, ఇద్దరు కూతుళ్లు ఉన్నారని స్థానికులు చెప్పారు. సిరికొండ ఎస్సై ఎల్.రామ్ నిజామాబాద్ ఆసుపత్రికి వెళ్లి శవపంచనామా చేసి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.



అంకాపూర్‌ను సందర్శించిన వైఎస్సార్ కడప జిల్లా అధికారులు

ఆర్మూర్‌రూరల్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): అంకాపూర్ గ్రామాన్ని సోమవారం వైఎస్ఆర్ కడప జిల్లా అధికారుల బృందం సందర్శించింది. గ్రామంలో ఇక్కడి రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. పసుపు సాగు విధానం, ఉడక బెట్టే పద్ధతిని వారు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నీటి స్టోరేజీ ట్యాంకులు, సీడ్ ప్లాంట్లను, మార్కెట్ యార్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ కడప జిల్లా కోశాధికారి కె.నాగేశ్వర్‌రావు, డ్వామా పీడీ ఆదిశేష రెడ్డి, హార్టికల్చర్ జిల్లా అధికారి సుభాషిణి, వెంకటేశ్వర్‌రెడ్డి, రవి, ఆర్మూర్ ఏడీఏ విజయలక్ష్మీ, ఏఈవో అనుష, రైతులు సల్ల అనంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రారంభమైన ఇంటర్ మూల్యాంకనం



డీఐఈవోకు వినతిపత్రం అందజేస్తున్న సంస్కృతం లెక్చరర్లు

నిజామాబాద్ అర్బన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియెట్ ప్రశ్నపత్రాల మూల్యాంకనం సోమవారం ప్రారంభమైంది. సంస్కృతం పేపర్ మూల్యాంకనం ప్రారంభించగా లెక్చరర్లు వాల్యువేషన్ చేశారు. పరీక్షలు పూర్తయినకొద్దీ వాల్యుయేషన్ ప్రక్రియ కొనసాగుతుందని డీఐఈవో రవికుమార్ తెలిపారు. వాల్యువేషన్‌కు హాజరైన ప్రైవేటు లెక్చరర్ ఫోరం ప్రతినిధులు మూల్యాంకన కేంద్రంలో వసతులు కల్పించాలని డీఐఈవోకు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ భరద్వాజ్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. కొన్నేళ్లుగా ఇంటర్మీడియెట్ బోర్డు ప్రైవేటు అధ్యాపకులపై వివక్ష చూపుతుందని ప్రభుత్వ అధ్యాపకులతో పాటు తమకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్పాట్ వాల్యుయేషన్ పూర్తయిన రోజే అమౌంట్ ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న స్పాట్ అమౌంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. వాల్యువేషన్ క్యాంప్‌లో అన్ని వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజానంద్, ఓంశంకర్, సుభాష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అంకాపూర్ గ్రామాన్ని సందర్శించిన వరంగల్ జిల్లా రైతులు



అంకాపూర్‌లో పంటలను పరిశీలిస్తున్న వరంగల్ జిల్లా రైతులు

ఆర్మూర్‌రూరల్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంకాపూర్ గ్రామాన్ని సోమవారం వరం గల్ జిల్లా రైతులు సందర్శించారు. నాబార్డు సహకారంతో శాంతి సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రైతు విజ్ఞా న యాత్రలో భాగంగా వివిధ మండలాలకు చెందిన రైతు ఉత్పత్తి దారుల సంఘ సభ్యులు పంటల పరిశీలనకు వచ్చారు. గ్రామంలో పంటలను పరిశీలించి పంటల సాగులో రైతులు అవలంబిస్తున్న పద్ధతులను, దిగుబడులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేకే భాజన్న, విజయ్ కుమార్, వరంగల్ జిల్లాకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



మున్సిపల్ కార్యాలయంలో మహిళలను సన్మానించిన కమిషనర్ రాజు

ఆర్మూర్‌టౌన్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజు, మున్సిపల్ పారిశుధ్య కార్మి కుల కు, మెప్మా ఆర్పీలను పట్టు శాలువతో సన్మానించి వారు చేస్తున్న సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి అంజనేయులు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, జెఏవో విజయ్, సీనియర్ అడిటర్ రాందాస్, మెప్మా టీఎంసీ ఉద యశ్రీ, సీవో రాజలింగం పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో. టీచర్‌లకు ఆటల పోటీలు..

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం అంగన్‌వాడీ టీచర్‌లకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జావిద్‌బాయి మినీస్టేడియంలో ఆర్మూర్ సెక్టర్‌లోని అంగన్‌వాడీ టీచర్‌లకు కబడ్డీ, స్పీడ్‌వాక్, లెమన్‌స్పూన్, మ్యూజికల్ చైర్‌లతో పాటు పలు ఆట ల పోటీలు నిర్వహించగా ఐసీడీఎస్ సీడీపీవో భార్గవి ఆటల పోటీల్లో విజేతలైన టీచర్‌లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్‌లు నళిని, వెంకటరమణమ్మ, సమత పాల్గొన్నారు.

గోదావరి త్రివేణి సంగమంలో జగద్గురు దేవాచార్యుల పుణ్యస్నానాలు

రెంజల్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ క్షేత్రంలో సోమవారం అమాల ఏకాదశిని పురస్కరించుకుని ఉత్తర ప్రదేశ్, కాశీ, మధుర, అయోధ్యల నుంచి వచ్చిన స్వామిజీలు 1008 శ్రీమత్ జగద్గురు దేవాచార్యులు రాజేంద్రదాస్ మహరాజ్, ములుగు పీఠాధిశ్వర్ బాగేశ్వర్ ధామ్, 1008 మండలేశ్వర్ సీతారాం త్యాగి మహరాజ్‌లు గోదావరి క్షేత్రంలో పుణ్యస్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీ, అయోధ్య, మధుర, ఉత్తర ప్రదేశ్ నుండి వచ్చిన స్వాములను గ్రామస్థులు మంగ హారతులతో స్వాగతం పలికారు. కందకుర్తికి చేరుకున్న స్వామిజీలు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పవిత్ర స్నానాలు ఆచరించారు. వివిధ ప్రదేశాల నుంచి వచ్చిన స్వామిజీలను దర్శించుకునేందుకు పలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిజీలను దర్శించుకున్నారు. అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రమైన త్రివేణి సంగమ క్షేత్రంలో సర్వ దోషాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన స్వామిజీలు నదిలో పుణ్యస్నానాలు ఆచరించడంతో పాటు భక్తులు పుణ్యస్నానాలను ఆచరించారు.



స్నానాలు ఆచరిస్తున్న స్వామిజీలు

ఎస్టీ గురుకుల పాఠశాల

భవన నిర్మాణం పూర్తయ్యేదెన్నడో..!?

● ఏడేళ్లుగా నిర్మాణ దశలోనే పాఠశాల నిర్మాణం ● సుమారు పది నెలలుగా చురుగ్గా సాగుతున్న నిర్మాణ పనులు ● 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి నిర్మాణం పూర్తయ్యేనా..!?



నిర్మాణ దశలో ఉన్న నాగిరెడ్డిపేట ఎస్టీ గురుకుల పాఠశాల భవనం



సారంపల్లిలో కొనసాగుతున్న నాగిరెడ్డిపేట గిరిజన గురుకుల పాఠశాల

నాగిరెడ్డిపేట, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట మండల కేంద్రానికి మంజూరైన గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణం పనులు ఎప్పటికీ పూర్తవుతాయోనని గిరిజన విద్యార్థులు, మండల వాసులు ఎదురుచూస్తున్నారు. 2025-26 విద్య సంవత్సరం ప్రారం భం నాటికైనా ఈ పాఠశాల భవన నిర్మాణం పూర్తయ్యేలా ఉన్నతాధి కారులు తగు చర్యలు తీసుకొని కృషి చేయాలని ప్రజలు కోరుతు న్నా రు. సుమారు గత ఏడేళ్ల క్రితం మంజూరైన ఈ గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణం పనులు వివిధ అడ్డంకుల కారణంగా ఇప్ప టికీ పూర్తికాలేదు. వివిధ అడ్డంకుల కారణంగా సంవత్సరాల తరబడి అర్థాంతరంగా నిలిచిపోయిన పాఠశాల నిర్మాణం పనులు అడ్డంకులు తొలగిపోవడంతో సుమారు 10 నెలలుగా పాఠశాల నిర్మాణం పనులు చురుగ్గా ముందుకు సాగుతున్నాయి. నాగిరెడ్డిపేట మండలానికి 2016 లో గిరిజన గురుకుల బాలుర పాఠశాల మంజూరైంది. పాఠశాల మం జూరైనప్పుడు మండల కేంద్రంలోని ఓ అద్దె భవనంలో ఈ గురుకుల పాఠశాలను తాత్కాలిక ప్రారంభించి కొనసాగించారు. 2017లో ఈ పాఠశాలకు 4 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో అప్పటి తెలం గాణ ప్రభుత్వం సొంత భవనాన్ని మంజూరు చేసింది. పాఠశాల భవన నిర్మాణం కోసం మండల కేంద్రంలోని హైదరాబాద్ - బోధన్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న 509 సర్వే నెంబర్లు గల 7 ఎకరాల 13 గుంటల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు కేటాయించారు. అయితే పాఠ శాల నిర్మాణం కోసం కేటాయించిన ప్రభుత్వ భూమి అంతకు ముందు ఓ రైతుకు ప్రభుత్వం కేటాయించింది. దీంతో సదరు రైతు ఇట్టి భూమి విష యంలో కోర్టును ఆశ్రయించడంతో స్థల వివాదం కారణంగా పాఠశాల నిర్మాణం పనులు ప్రారంభ దశలోనే నిలిచిపోయాయి. స్థల వివాదం తొల గిపోవడంతో పాఠశాల నిర్మాణం పనులు తిరిగి ప్రారంభించారు. మెదక్ నుంచి ఎల్లారెడ్డి ,బాన్సువాడ మీదుగా రుద్రూర్ వరకు ప్రస్తుతం ఉన్న రహదారిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి జాతీయ రహదారిగా మంజూరు చేసింది. రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం నిర్మిస్తున్న పాఠశాల భవ నం వరకు రోడ్డు విస్తరణ జరుగుతుందనే కారణంతో పాఠశాల నిర్మాణం పనులకు రెండోసారి బ్రేక్ పడింది. దీంతో సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేయకుండా చేతులెత్తేశాడు. దీంతో ఈ గురుకుల పాఠశాల భవన నిర్మాణం పనులు చేపట్టడానికి ప్రభుత్వం గత ఫిబ్రవరి మాసంలో తిరిగి టెండర్లను నిర్వ హించింది. నిర్మల్‌కు చెందిన ధరణి కన్స్ట్రక్షన్స్ టెండర్లు తీసుకొని పాఠశాల నిర్మాణం పనులను చేపట్టింది. సుమారు ఆరేళ్లుగా పిల్లర్ల వరకే పనులు జరిగి అర్థాంతరంగా ఏళ్ల తరబడి నిలిచిపోయిన పనులను ప్రస్తుత నూ తన కాంట్రాక్టర్ పాఠశాల నిర్మాణం పనులను నిర్వహిస్తున్నారు. పది నెలలుగా పాఠశాల నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. నిర్మా ణం పనులు మరింత వేగవంతంగా జరిపి త్వరగా పాఠశాల నిర్మాణం పనులు పూర్తి చేయాలని మండల వాసులు కోరుతున్నారు.

● 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేయాలి

రానున్న 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని పాఠశాల గిరిజన విద్యార్థులు, మండల వాసులు కోరుతున్నారు. ఇప్పటికే పాఠశాల నిర్మాణం పనులు చురుగ్గా సాగుతుండటంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్మాణం పనులను మరింత వేగవంతంగా జరిగేలా కృషి చేయాలని మండల ప్రజలు, గిరిజన విద్యార్థులు కోరుతున్నారు.

● నాలుగైదేళ్లుగా సారంపల్లిలో కొనసాగుతున్న పాఠశాల

నాగిరెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గిరిజన గురుకుల పాఠశాల ప్రస్తుతం కామారెడ్డి పట్టణానికి సమీపంలోని సారంపల్లిలోని ఓ అద్దె భవనంలో గత నాలుగైదేళ్లుగా కొనసాగుతుంది. పాఠశాలకు సొంత భవనం లేకపోవడంతో మొదట్లో ఈ పాఠశాలను మండల కేంద్రంలోని అద్దె భవనంలో కొనసాగించారు. సరైన వసతులు లేకపోవడంతో ఈ పాఠశాలను మాల్తుమ్మెద గ్రామానికి మార్చి అక్కడ ఓ రేకుల షెడ్డు లో సుమారు ఏడాది పాటు పాఠశాల నిర్వహించారు. ఈ రేకుల షెడ్డులో విద్యార్థులకు సరైన వసతులు లేని కారణంగా మండలంలో గురుకుల పా ఠశాలను నిర్వహించేందుకు సరైన అద్దె భవనం లభించని కారణంగా, ఈ పాఠశాలను ఉన్నత అధికారులు కామారెడ్డి జిల్లా కేంద్రా నికి సమీ పంలోని సరంపల్లిలో గల అద్దె భవనంలోకి మార్చి అక్కడే కొన సాగి స్తున్నారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గిరిజన గురు కుల పాఠశాల కామారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలో కొనసాగుతుండ డంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. మండల కేంద్రానికి మంజూరైన గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణం పనులు త్వరగా పూర్తయితే విద్యార్థులకు ఎంతో సౌకర్యం కలు గుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. పాఠశాల నిర్మాణం పనులను వేగవంతంగా జరిపించి త్వరగా పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, మండల వాసులు కోరుతున్నారు.

అల్జాపూర్ శివారులో చిరుత సంచారం



అల్జాపూర్ శివారులో కనిపించిన చిరుత పులి పాదముద్రలు



చిరుత పాద ముద్రలను పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

నవీపేట, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచ పంచాయతీ పరిధిలోని అల్జాపూర్ శివారులో చిరుత పులి సంచరిస్తున్నట్లు ఆనవాళ్ల కనిపించాయి. సోమవారం వ్యవసాయ పనుల కోసం పలువురు రైతులు స్థానిక చెరువు కట్ట వైపు వెళ్లగా అక్కడ చిరుత పులి పాదముద్రలు కనిపించాయి. ఈ విషయాన్ని వారు గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో చిరుత పులి సంచారం విషయాన్ని పలువురు స్థానికులు ఉన్నతాధికారులు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ జహూర్, బీట్ ఆఫీసర్ సుధీర్‌లు అల్జాపూర్ శివారులో చిరుత పులి సంచరించిన ప్రాంతాన్ని పరిశీలించారు. సంబంధిత పాద ముద్రలు చిరుత పులికి సంబంధించినవేనని అటవీశాఖ అధికారులు ధృవీకరించారు. సంవత్సరంనర క్రితం ఇదే ప్రాంతంలో చిరుత సంచరించగా అటవీశాఖ అధికారులు స్థానిక విఠలేశ్వర మందిరం వద్ద బోను ఏర్పాటు చేయడంతో సెప్టెంబర్ 3, 2023రోజున చిరుత బోనులో చిక్కింది. తిరిగి ఏడాదిన్నర తర్వాత మరో చిరుత పులి ఇదే ప్రాంతంలో సంచరించడంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే చిరుత పులిని బంధించడానికి బోనును ఏర్పాటు చేయాలని వారు అటవీశాఖ అధికారులను కోరారు.

బంగారంతో వరల్డ్ కప్ తయారు చేసిన పడిగెల స్వర్ణకారుడు



వేల్పూర్, మార్చి10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పడిగెల గ్రామానికి చెందిన స్వర్ణకారుడు మంచిర్యాల నవీన్ అతిచిన్న ఐసీసీ వరల్డ్ కప్ నమూనను తయా రు చేసి అందరినీ ఆశ్చర్య పరిచారు. టీం ఇండియా గెలవాలని ఆశీస్సు 0.080 మిల్లీగ్రాముల బంగారం తో ఐసీసీ వరల్డ్ కప్ నమూనను రూపొందించినందుకు టీం ఇండియా జట్టు గెలవడంతో నవీన్ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. తనకు చిన్నప్పటి నుంచి క్రికెట్ అన్న, టీం ఇండియా అన్న ఎనలేని అభిమానం నవీన్ అన్నారు.

ఎల్లారెడ్డికి యంగ్ ఇండియా సమీకృత గురుకులం మంజూరు

● హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు
● పనుల ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్న అధికారులు



ఎల్లారెడ్డి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం జిల్లాకు మరో తీపి కబురు అందించింది. యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 55 సమీకృత గురుకులాలు ఏర్పాటు చేయబోతున్నారు. ఇందులో మొదటి విడతలో జుక్కల్ నియోజకవర్గానికి ఎస్సీ సమీకృత గురుకులాన్ని మంజూరు చేశారు. రెండో విడతలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో లింగంపేట్ మండలంలోని మోతే గ్రామం ప్రాంతంలో సమీకృత గురుకులాన్ని గురుకులానికి రూ.200 కోట్లు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చింది.

● మొదటి విడతలో జుక్కల్‌కు ప్రాధాన్యం

మొదటి విడతలో జిల్లాలోని ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావుకు జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండలంలో సమీకృత గురుకులం మంజూరు అయింది. నిర్మాణానికి టెండర్లను ఆహ్వానించింది. ఆ ప్రక్రియ కొనసాగుతుండగానే జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గానికి మరో సమీకృత భవనం బ్లాక్‌ల వారీగా నిర్మాణం కానుంది. వీటిలో పరి పాలన బ్లాక్, అకాడమిక్ బ్లాక్, స్టాఫ్ క్వార్టర్స్, లేబరేటరీ, విశాలమైన క్రీడా ప్రాంగణం, పని చేసే టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ప్రత్యేక నివాస సముదాయాన్ని ఏర్పాటు చేయనున్నారు.

● 20 ఎకరాల్లో నిర్మాణం..

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ మండలంలో మోతే గ్రామ శివారులో సర్వే నెంబర్ 164లో సుమారు 20 ఎకరాల స్థలంలో సమీకృత గురుకులాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేయగా నిధులు మంజూరు చేస్తూ రాష్ట్రం ప్రభుత్వం జీవోలను జారీ చేసింది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గురుకులం ఏర్పాటు చేసేందుకు మొదటి నుంచి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ప్రయత్నం చేశారు. మొదటి విడతలో జుక్కల్ నియోజకవర్గానికి ప్రాధన్యత లభించినప్పటికీ, రెండో విడతలో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సమీకృత గురుకులం మంజూరు కావడంతో స ర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. గురుకుల పాఠశాల నిర్మాణం పూర్తి అయి వినియోగంలోకి వస్తే నియోజకవర్గంలోని వివిధ మండలాల పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

● సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు



ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సమీకృత గురుకులం మంజూరు చేయడం హర్షణీయం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు. అతి పెద్ద సమీకృత గురు కులం మంజూరుతో ఈ ప్రాంత పేద విద్యార్థులు చదు వుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. వెంటనే పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తాను. అధికారులు సైతం ఎప్పటికప్పుడు ఏర్పాట్లు పరిశీలిస్తూనే ఉన్నారు.

- మదన్ మోహన్‌రావు, ఎమ్మెల్యే, ఎల్లారెడ్డి

రోడ్డుపైనే సంత.. చూసే వారికి వింత!

● ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు

వేల్పూర్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్డుపైనే నిర్వహిస్తున్న వారంతపు సంతలో ప్రజలు, వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 15ఏళ్ల నుంచి ప్రతీ శుక్రవారం సంత కొనసాగుతుంది. సాయంత్రం పూట జరిగే ఈ సంతలో కూర గాయలు, దుస్తులు, ఇతర తినుబండరాలు, వస్తువులను కొనుగోలు చేయడానికి వేల్పూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో వస్తుంటారు. ఆర్మూర్, భీమ్‌గల్, సాహెబ్‌పేట్ గ్రామాలకు వెళ్లే రోడ్డుపై సంత జరగడం వల్ల ప్రజలకు, వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు కలుగుతున్నాయి. సాయంత్రం జరుగుతున్న ఇదే సంత సమయంలో పశువులు, గొర్రెలు, మేకలు గ్రామంలోకి వస్తుండడంతో క్రయ, విక్రయదారులతో పాటు వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. సంతస్థలం ఎక్కువగా లేకపోవడంతో దుకాణాలు, కూరగాయలను తినుబండారాల వస్తువులను రోడ్లపైనే ఏర్పాటు చేస్తున్నారు. దీంతో సంతకు వచ్చే ప్రజలు దుకాణాల్లో తమ కావల్సిన వస్తువులను కొనుగోలు చేసుకుంటూ పక్కనే సైకిళ్లు, ఇతర వాహనాలు నిలపడంతో రోడ్లపై వెళ్లే వాహనాలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఇకనైనా సంబంధిత గ్రామ పంచాయతీ, గ్రామాభివృద్ధి కమిటీలు ప్రత్యేక శ్రద్ధతో సంతకు కావల్సినంత స్థలాన్ని ఏర్పాటు చేసి అక్కడే సంత నిర్వహించేలా చూడాలని వాహన దారులు కోరుతున్నారు.



వేల్పూర్ అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై నిర్వహిస్తున్న సంత

విశాలమైన స్థలం లేకనే ఇబ్బంది..

● మొండి అశోక్, వేల్పూర్



సంత నిర్వహణకు అవసరమైన విశాల మైన స్థలం లేకపోవడం వల్లనే ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతీవారం జరిగే సంతలో వ్యాపారులతో పాటు వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ విషయంలో సమస్య పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ, గ్రామాభివృద్ధి కమిటీ వారు కృషి చేస్తున్నారు.



ప్రత్యేకపూజల్లో పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ

హిందువులు ఐక్యంగా ఉండాలి: ఎమ్మెల్యే

రామారెడ్డి, మార్చి10 (ఆంధ్రజ్యోతి): హిందువులు ఐక్యంగా ఉండాలని కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. రామారెడ్డి మండలం రెడ్డిపేట్ గ్రామంలో సోమవారం గంగపుత్రులు గంగ మాత విగ్రహప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. హిందువుల ఐక్యతా లోపాన్ని ఇతరులు అవసరం మేరకు వాడుకుంటున్నారని అన్నారు. గంగపుత్ర సంఘంలో పూర్ణాహుతి, గజ స్తంభన పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. దీంట్లో భాగంగా గ్రామంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖ నాయకులు గోపు గంగారం కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు మేటూరి శ్రీకాంత్, ప్రవీణ్, గంగపుత్ర సంఘ అధ్యక్షులు బట్టు గణేష్, నాయకులు, పండ్ల ప్రవీణ్ భూస సురేష్, తోట రమేష్ ప్రవీణ్, గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘననివాళి



సావిత్రిబాయిపూలే విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

కామారెడ్డిటౌన్, మార్చి10 (ఆంధ్రజ్యోతి): బీసీ సంఘం ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని మున్సిపల్ ఆవరణలో ఉన్న సావిత్రాభాయి విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి, మహిళా విద్యాభివృద్ధికి నిరంతరం ఎనలేని కృషిచేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు, ఆయా విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలి

జుక్కల్, మార్చి10 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులకు సూచించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడారు. జుక్కల్ మండలం నుండి ప్రజావాణికి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడానికి కృషిచేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హిమబిందు, రెవెన్యూఅధికారులు, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

డోంగ్లిలో మహిళా అధికారులకు సన్మానం

మద్నూర్, మార్చి10 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డోంగ్లి మండల కేంద్రంలో తహసీల్దార్ రేణుకా చౌహాన్, మండల వైద్యాధికారి శ్రీలేఖలకు సోమవారం డోంగ్లి లో జరిగిన సన్మాన కార్యక్రమంలో వారిని సిబ్బందిని, గ్రామస్తులు సన్మానించారు. మహిళా దినోత్సవం రోజున రెండ వ శనివారం సెలవు రావడంతో సోమవారం మహిళా అధికారులను గ్రామస్తులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

భారతీయ కిసాన్‌సంగ్ వార్షికోత్సవ వేడుకలు

రామారెడ్డి, మార్చి10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం ప్రభుత్వ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం, శివాజీ విగ్రహం వద్ద భారతీయ కిసాన్ సంగ్ 46వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఎగురవేశారు. పార్టీలకు అతీతంగా రైతులు ఐక్యమత్యంగా ఉండి రైతుల సంక్షేమం కోసం పోరాడాలని పలు రకాలుగా వివరించారు. భారతీయ కిసాన్ సంగ్ రామారెడ్డి మండల ఉపాధ్యక్షుడు రాంరెడ్డి, జిల్లా యువప్రముఖ కొడగండ్ల రాజశేఖర్, నాయకులు లింగం, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి, మండల కార్యవర్గ సభ్యులు రాజు, బాలక్కోల్ల బాలయ్య కాపు, శ్రీనివాస్, శేఖర్, రాజు, రవి, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా ఇంటర్ నోడల్ అధికారి సలాం

నాగిరెడ్డిపేట, మార్చి10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి సలాం సంబంధిత అధికారులను కోరారు. ఆయన సోమవారం నాగిరెడ్డి పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల హాజరు వివరాలను ఆయన ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్ అక్కం విష్ణును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా కొనసాగుతున్నాయని తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షల్లో జిల్లాలో 8072 మంది విద్యార్థులకు గాను 7921 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్టు 151 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. అందులో జనరల్ 6792 మంది విద్యార్థులకు గాను 6683 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 109 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు, ఒకేషనల్ పరీక్షలో 1280 మంది విద్యార్థులకు గాను 1238 మంది విద్యార్థులు హాజరు కాగా 42 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర్ అయినట్టు ఆయన తెలిపారు. అలాగే నాగిరెడ్డిపేట పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు సైతం తనిఖీ చేశారు. నాగిరెడ్డిపేట పరీక్షా కేంద్రంలో సోమవారం జరిగిన సెకండ్ ఇయర్ ఇంగ్లీష్ పరీక్షకు 184 మంది విద్యార్థులకు గాను 178 మంది విద్యార్థులు హాజరైనట్టు, ఆరు గురు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్టు చీఫ్ సూపరింటెండెంట్ విష్ణు తెలిపారు. ఇదివరకు నాగిరెడ్డిపేట పరీక్షా కేంద్రంలో డివోగా విధులు నిర్వహించిన అంజయ్య మెడికల్ లీవ్ పై వెళ్లడంతో అతని స్థానంలో తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మల్లేశంను డివో గా ఉన్నత అధికారులు నియమించారని విష్ణు తెలిపారు. అలాగే ఈ పరీక్షా కేంద్రంలో ఇదివరకు పనిచేసిన ఇన్విజిలేటర్లను తొలగించి, వారి స్థానంలో అధికారులు సోమవారం కొత్త ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.



నాగిరెడ్డిపేట ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి వస్తున్న జిల్లా ఇంటర్ నోడల్ అధికారి సలాం

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం మహిళా దినోత్సవం పురస్కరించుకుని టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలుచేస్తుందని తెలిపారు. రాకీయంలో పురుషులతో సమానంగా పోటీ పడాలని తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా సహాధ్యక్షుడు చక్రధర్, కోశాధికారి దేవరాజు, మహిళ ఉపాధ్యాక్షురాలు రాజ్యలక్ష్మీ, ఉపాధ్యాక్షులు సాయిలు, శ్రావణ్, లక్ష్మన్, రాజేశ్వర్, తదితరులున్నారు.

అనధికార లేఅవుట్లు, వ్యక్తిగత ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం

అనధికార లేఅవుట్లు, వ్యక్తిగత ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో మున్సిపల్, ఇరిగేషన్, పంచాయతీ శాఖల అధికారులు, లేఅవుట్‌లు యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2020 ఆగస్టు 31 నాటికి ముందే అనధికార లేఅవుట్‌లలో 10శాతం అమ్మకం జరిగి ఉన్నట్లయితే మిగితా 90శాతం ప్రస్తుతం క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం 25శాతం రిబేటు అవకాశం 31 మార్చి 2025 వరకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. అదేవిధంగా వ్యక్తిగల ప్లాట్లకు కూడా రాయితీ వర్తిస్తుందని తెలిపారు. అభ్యంతరం లేని ప్లాట్లకు ఈ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వ భూములు, వక్ఫ్ బోర్డు, ఎండోమెంట్ భూములు, నీటి పారుదలశాఖ భూములు, సీలింగ్ భూములు, శిఖం భూములు, కోర్టుకేసులు ఉన్న వాటికి ఈ అవకాశం వర్తించదని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ రమేష్‌రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, పలుశాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు టౌన్‌ప్లానింగ్ అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుకు రాయితీ

రాష్ట్రంలో ఆయిల్‌పామ్‌సాగు ప్రోత్సహించేందుకు ఎకరానికి రూ.50,198 వరకు పథకం నిబంధనలు అనుసరించి రాయితీ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొక్కలు,డ్రిప్ ఇరిగేషన్, మొదటి నాలుగేళ్ల పాటు తోటల యాజమాన్యం, అంతర పంటలసాగు కొరకు ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపారు. మన రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు ఆయిల్‌పామ్ చట్టం 1993చే నియంత్రించబడిందని తెలిపారు. జిల్లాకు కేటాయించిన ఆయిల్‌పామ్ కంపెనీలవారు, రైతుల వద్ద ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఆయిల్‌పామ్ గెలలను కొనాలని తెలిపారు. ముడి పామాయిల్ ధర ఆధారంగా ప్రతీనెల ప్రభుత్వం ఆయిల్‌పామ్ గెలల ధరను నిర్ణయిస్తుందని తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులపై స్పందించాలి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరిచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. భూ సమస్యలు, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్యం, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, రైతు భరోసా, రోడ్ల ఆక్రమణ తదితర అంశాలపై మొత్తం 101 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ సీఈవో చందర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

కామారెడ్డిటౌన్, మార్చి10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి పుట్‌బాల్ పోటీలకు ఉమ్మడి జిల్లాల క్రీడాకారులు ఎంపికైనట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి హీరాలాల్ తెలిపారు. సోమవారం రామారెడ్డి బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన అండర్ 14 బాల,బాలికల పుట్‌బాల్ పోటిలలో 18 మంది బాలికలు, 18 మందిబాలురు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు స్వామిగౌడ్, రసూల్,శ్రీధర్, లింగం, మోహన్ రెడ్డి, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి పోలీసుస్టేషన్ తనిఖీ

కామారెడ్డిటౌన్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణ పోలీసుస్టేషన్‌ను ఎస్పీ రాజే ష్‌చంద్ర తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా సిబ్బంది వివరాలు, నేరాలు జరుగుతున్న తీరు, ఫిర్యాదుదారులతో ప్రవర్తించే విధానం, పోలీసుస్టేషన్ ఆవరణ, కమాంట్ కంట్రోల్ రూం, సమస్యత్మక, ముఖ్యమైన ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసులు పనితీరును మెరుగు పర్చేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. పట్టణ ంలోని పలు ప్రాంతాలను ఏఎస్పీ చైతన్యరెడ్డితో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నియామకాలు రద్దుచేయాలి

కామారెడ్డిటౌన్, మార్చి10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో సౌత్, మెయిన్ క్యాంపస్‌లలో వివిధ సబ్జెక్టుల వారిగా చేపట్టిన నియామకాలను రద్దు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశ ంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 24 న తెలుగు, ఇంగ్లీష్, ఫార్మాసిటికల్, సోషల్‌వర్క్ డిపార్ట్‌మెంట్ గెస్ట్ ఫ్యాకల్టీకొరకు నోటిఫికేషన్ యూనివర్సిటీ ద్వారా విడుదల చేశారన్నారు. పాఠశాల స్థాయిలో కూడా ఎటు వంటి చిన్న నియామకం జరిగినా పత్రికా ప్రకటన ఇస్తారని, విశ్వవిద్యాలయాల లో ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్ జరుగుతున్న విషయం ఎవరికీ తెలియకుండా తమకు కావాల్సినవారికి మాత్రమే ఇచ్చేవిధంగా దొంగచాటున నియామకాలు చేపట్ట డం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు దినేష్, జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, జిల్లా నాయకులు శ్రీరాం, తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు

ఎమ్మెల్సీల నామినేషన్‌లో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి, మార్చి10 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ అభ్యర్థు ల నామినేషన్‌లో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పాల్గొన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, విజయశాంతి బీఫా మ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌ డ్‌కు అందజేశారు. కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యే లతో కలిసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఉన్నారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు నిధుల మంజూరుపై గ్రామస్థుల హర్షం

మద్నూర్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ నియోజకవర్గంలో మద్నూర్ మండల కేంద్రానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.200 కోట్ల నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చిత్ర పటానికి సోమవారం మండల కేంద్రంలోని గాంధీ చౌక్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కృషి ప్రత్యేక శ్రద్ధ వల్ల ప్రతిష్టాత్మకమైన స్కూల్ మద్నూర్‌కు రావడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిలు, సీనియర్ నాయకులు హన్మాండ్లు స్వామి, మాజీఎంపీపీ ప్రజ్ఞాకుమార్ తదితరులు ఉన్నారు.

'సంక్షేమ వసతి గృహాలలో స్టాఫ్ నర్సును నియమించాలి'

ఎల్లారెడ్డి, మార్చి10 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, బీసీ సంక్షే మ వసతిగృహాల్లో స్టాఫ్ నర్సుని నియమించాలని బీసీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీ ల్దార్ ప్రేమ్‌కుమార్‌కు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు మర్లు సాయిబాబా ఉన్నారు.

ఇసుక రవాణాపై సబ్‌కలెక్టర్‌కు రైతుల ఫిర్యాదు



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

బీర్కూర్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): పంట పొలాల కోసం వేసుకున్న రోడ్డుపై ఇసుక రవాణా చేయడంపై రైతులు సోమవారం సబ్‌కలెక్టర్ కిరణ్మయిని కలిసి ఫిర్యాదు చేశారు. బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామ సమీపంలోని మంజీరానది నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ అవసరాల నిమిత్తం ఇసుక తరలిస్తున్నాయని చెప్పారు. మంజీరా నదికి వెళ్లేందుకు ప్రభుత్వ రహదారి ఉందని ఉన్నా పంటపొలాలకు వెళ్లేందు కోసం తన పొలాల్లో నుంచి మరో దారిని వేసుకున్నమని వివరించారు. అయితే ప్రభుత్వ రహదారి గుండా కాకుండా తాము పంట పొలాలకు వెళ్లేందు కోసం వేసుకున్న రహదారి గుండా ఇసుక రవాణా చేస్తున్నారని తెలిపారు. దీంతో పంటలపై దుమ్మూధూళి చేరి పంటలకు నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి తాము వేసుకున్న దారి గుండా ఇసుక రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు సబ్‌కలెక్టర్‌ను కోరారు. ఈ విషయమై సబ్ కలెక్టర్, తహసీల్దార్‌లకు రైతులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు ఎంగాయి సత్యం, రమేష్ కర్కా నారాయణ, వడ్ల భూమేష్, సాయిలు, సాయిబాబా, శ్రీనివాస్ మల్లాపురం హన్మాండ్లు పాల్గొన్నారు.



సంగమేశ్వర్ శివారులో వరి పంట ఎండిపోవడంతో పశువులను మేపుతున్న దృశ్యం

పశువుల మేతకు వరి పంట

దోమకొండ, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఎన్నో కష్టాలను ఓర్చి సాగుచేసిన వరి పంటకు నీరందక ఎండిపోతుండడంతో పంట చేతికి వస్తుందో లేదో అని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే దోమకొండ మండలంలోని ఆయా గ్రామాల్లో చాలావరకు రైతులు వేసిన పంటలో సగం వరకు పంటపై ఆశలు వదులుకున్నారు. మిగతా పంటను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. మరికొందరు రైతులు పశువులకు మేత వేస్తున్నారు. నెల రోజులకు పైగా వరి పంటకు నీరు పారించాలి. కానీ ప్రస్తుతం బోరుబావుల్లో నీరు తగ్గిపోయింది. వారం రోజుల క్రితం బోరుబావుల నుంచి వచ్చిన నీరు ప్రస్తుతం రావడం లేదని రైతులు తెలుపుతున్నారు. కొందరు రైతులు పొలం మడిలో పైపులు వేసి పైపుల ద్వారా నీరు పారిస్తున్నారు. మండలంలో యాసంగి పంటల్లో రైతులు వేసిన దాంట్లో సగానికి పైగా ఆశలు వదులుకుని ఉన్నారు.

మత్తు దందా

(5వ పేజీ తరువాయి)

కల్లు దుకాణాల్లో కల్తీ కల్లు తయారుకు ఉపయోగించే అల్ప్రాజోలం, డైజోఫామ్ లాంటి మత్తుపదార్థాలను ఎక్సైజ్ పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ప్రమాదకర మత్తు పదార్థాలను కల్లులో వినియోగిస్తూ వ్యాపారులు జోరుగా కల్తీ కల్లు తయారు చేస్తున్నట్లు స్పష్టమవుతుంది.

గతంలో పెన్సిడిల్, అల్ప్రాజోలం

గతంలో పెన్సిడిల్ లాంటి దగ్గుమందు సిరాప్‌లను కామారెడ్డి కేంద్రంగానే దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా రవాణా చేయడంతో తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. గత 8 ఏళ్ల కిందట కామారెడ్డి పట్టణా కేంద్రానికి పెన్సిలిన్ మత్తుమందును ఇతర రాష్ట్రాలు, దేశాలకు సరఫరా చేసిన సంఘ టన దేశవ్యాప్తంగా చర్చనీయంశమైంది. పెన్సిడిల్ మత్తుమందు దందా కామారెడ్డిలో కొనసాగడంతో మెడికల్ దుకాణాలు,మెడికల్ ఏజెన్సీలపై విస్తృతంగా సంబంధితశాఖ అధికారులు దాడులుచేసి పెద్ద మొత్తంలోనే పెన్సిలిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలకు చెందిన పలువురు వ్యాపారులు అక్రమ రవాణా వెలుగులోకి వచ్చింది. అంతే కాకుండా కొన్ని సంవత్సరాల కిందట డిఆర్‌ఐ అధికారులు కామారెడ్డి బైపాస్ రోడ్డులో రూ.2కోట్ల విలువ చేసే 40 కిలోల మత్తు పదార్థమైన అల్ప్రాజోలం పట్టుబడడంతో రాష్ట్రవ్యాప్తంగా అప్పట్లో కలకలం రేపింది. అయితే గత ఏడాది కిందట ఎక్సైజ్‌శాఖలోనే కొందరు సిబ్బంది అల్ప్రజోలం, క్లోరోహైడ్రెడ్ లాంటి మత్తుపదార్థాలను రవాణా చేసే వ్యక్తులతో సంబంధాలు ఉండడంతో వారిని హైదరాబాద్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్న విషయం చర్చనీయాంశం అయింది. సదరు ఎక్సైజ్ ఉద్యోగులు సస్పెన్షన్‌కు గురయ్యారు.

గుట్టలు మాయం!

(5వ పేజీ తరువాయి)

ఎంత మేరకు జరిగింది.. అనేవి అధికారులు పూర్తిస్థాయిలో విచారిస్తే అన్ని విషయాలూ బయటికొస్తాయని, వాల్టా చట్టం ప్రకారం జరిమానాతో ప్రభుత్వానికి ఆదాయం సైతం సమకూరుతుందని చెప్తున్నారు. గత కొన్నేళ్లుగా మొరం తవ్వకాల్లపై రెవెన్యూ, పోలీస్, అధికారులు ఉక్కుపాదం మోపినా జరిమానాలు మినహా దందాకు ఎందుకు అడ్డుకట్ట వేయలేకపోవడం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

● అభివృద్ధి పేరిట అక్రమ రవాణా

బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో అభివృద్ధి పనుల పేరిట అనుమతులు ఇస్తే నసుల్లాబాద్ మండలం దుర్కి శివారు, రాములు గుట్ట తండా, మైలారం శివారు, బీర్కూర్ మండలం రైతునగర్ (చిన్న గుట్ట), బాన్సువాడ మండలం సోమేశ్వర్ శివారులో అక్రమార్కులు శివార్లలో గుట్టలను తవ్వుతున్నారు. మొరాన్ని ప్రభుత్వ పనులకు రవాణా చేస్తూ, కొన్ని ట్రిప్పులు ప్రైవేట్ వెంచర్లకు తరలిస్తూ ఉదయం 5 నుంచి పగలు రాత్రి తేడా లేకుండా, సెలవు దినాలు వస్తే మాఫియా పండగే పండగ ఇంత జరుగుతున్నా ప్రకృతి సంపదను కాపాడాల్సిన రెవెన్యూ, మైనింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ ప్రైవేటు వ్యాపారులకు వత్తాసు పలుకుతున్న అధికారులపై ఉన్నతాధికారులు లోతైన దర్యాప్తు జరిపి మాఫియాకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని అధికారులపై వేటు వేయాలనే డిమాండ్ వస్తోంది.

● కరిగిపోతున్న గుట్టలు

గతంలోనూ ఈ ప్రాంతాల్లో పలుచోట్ల మొరం తవ్విన ఆనవాళ్లున్నాయి. ఏళ్లనాటి గుట్టలను కొల్లగొడుతున్నారు. ఎత్తైన గుట్టలు కనుమరగవుతున్నాయి. సహజ సిద్ధమైన గుట్టలపైన ఉన్న చెట్లు కూడా తొలగించి భారీ యంత్రాలతో తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. అధికారులకు తెలిసినా వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

● ప్రభుత్వ ఆదాయానికి గండి

ఇలాంటి తవ్వకాలతో సహజసిద్ధంగా ఏర్పడిన గుట్టలు ఆనవాళ్లు కోల్పోతున్నాయి. పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండిపడుతోంది. రాయల్టీ, సీనరేజీ కింద ఫీజులు కట్టిన తర్వాతే తవ్వకాలు జరపాల్సి ఉంటుంది. ప్రభుత్వానికి ఆదాయం రాకపోగా గుట్టలు కనుమరుగవుతున్నాయి. అడపాదడపా కేసులు నమోదుచేస్తున్నా దందా మాత్రం ఆగడంలేదు. కేసులు కాగానే కొన్నాళ్ల స్తబ్దుగా ఉండి తిరిగి మళ్లీ తవ్వేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం పట్టించుకుని ఈఅక్రమ తవ్వకాలు, రవాణాకు అడ్డు కట్ట వేయాల్సిన అవసరం ఉంది.

అక్రమ మొరం రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నాం..

● వరప్రసాద్, తహసీల్దార్, బాన్సువాడ

బాన్సువాడ మండల పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మొరాం తవ్వకాలు, రవాణా చేస్తే వెంటనే అడ్డుకట్ట వేస్తున్నాం. ఎక్కడైనా అక్రమంగా మొరం తవ్వకాలు జరిగితే సమాచారం ఇవ్వాలి. టిప్పర్లతోపాటు జేసీబీలను సీజ్ చేశామని జరిమానాలు విధించాం.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పద్ధతి మార్చుకోవాలి

(5వ పేజీ తరువాయి)

చేయించాలని అనుకున్నానని, కానీ మరోసారి అవకాశం ఇద్దామని ఆలోచించి 2నెలల సమయం ఇస్తున్నానని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ ఉన్నవారు మాత్రమే ఉద్యోగం చేయాలని తెలిపారు. అవసరం లేకున్న 16మంది నూతనంగా ఉద్యోగంలో చేరిన వారు ఎన్ని రోజులు చేసినా వారికి జీతాలు రావని తెలిపారు. ఇంతకముందు పనిచేసి తీసేసిన వారికి ఏప్రిల్ తర్వాత చర్చించి నిబంధనల ప్రకారం ఉద్యోగంలోకి తీసుకునేలా అధికారులతో మాట్లాడతానని తెలిపారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో కొందరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తట్ట, బుట్ట ఎత్తుకురావడంలో నైపుణ్యం పొందారని, తమ పద్ధతులను మార్చుకొని నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని తెలిపారు. ఎవరు ఎక్కడ ఏ దందాలో వసూళ్ల చేస్తున్నారో తన వద్ద చిట్టా ఉందన్నారు. టౌన్ ప్లానింగ్ ప్రచారానికి సంబంధించి ప్రతీ రూపాయి వసూలు చేయాలని, ఎక్కడ ఏ చిన్నతప్పు జరిగినా అధికారులపై చర్యలు ఉంటాయని అన్నారు. ఇక ఇంజనీరింగ్ సెక్షన్‌లో తీర్మానం, శాంక్షన్, టెండర్, నామినేషన్, వర్కర్ ఆర్డర్, అగ్రిమెంట్, సైట్ ఇన్‌స్పెక్షన్, ఎంబీ రికార్డులు నిబంధనల ప్రకారం కావాలని ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే కుదరదని తెలిపారు. రూల్ ప్రకారమే కాంట్రాక్టర్‌లకు బిల్లులు చేయాలని తెలిపారు. కాంట్రాక్టర్‌లు సైతం కార్యాలయంలోకి వచ్చి అధికారులను, సిబ్బందిని బెదిరింపులకు గురి చేయవద్దని అన్నారు. గతంలో జరిగిందే రిపీట్ అయితే పోలీసు కేసుల చేయిస్తామని, బ్లాక్‌లీస్టులోనూ పెడతామని హెచ్చరించారు. కాంట్రాక్టర్‌లకు ఏ బిల్లులు రావాలో మరో వారంరోజుల్లో ప్రత్యేకంగా సమావేశమై ఎలా అందించాలనేది అధికారులతో కలిసి చర్చిస్తానని తెలిపారు. పట్టణంలో నీటి ఎద్దటి రాకుండా చూడాలని కొందరు నాయకులు స్వప్రయోజనాల కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని తరలిస్తున్నారని ఇక మీదట వాటిని ఆపే ప్రయత్నం చేయాలని, ప్రజలకు ఎక్కడ నీటికొరత రాకుండా చూడాలని తెలిపారు. కొందరు యూనియన్ నాయకులు కార్మికుల కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్,టీపీఓ గిరిధర్,ఆర్ఓ గోపాల్‌రెడ్డి, డీఈ, ఏఈశంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు, కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చికెన్ ధరలు

రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	140	160	180

